
తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
25-05-2024
శనివారం
మల్కాజిగిరి
jayabheri...
సంపుటి : 01 | సంచిక : 276 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889
JB జయభేరి

హైదరాబాద్, మే 24 :

తెలంగాణలో రాజకీయ పార్టీలు మార్పులు కూర్పుల దిశగా ముందుకు సాగుతున్నాయి. మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సంస్థాగతంగా సంచలన మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పే పార్టీల రాష్ట్ర అధ్యక్షుల నియామకాలపై ఫోకస్ పెట్టాయి కాంగ్రెస్, బీజేపీ. ఇక మరో పార్టీ బీఆర్ఎస్ సైతం ఇదే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీని ఏ రకంగా ముందుకు తీసుకెళ్లాలి? ఎలాగూ రాష్ట్ర అధ్యక్షుడిగా కేసీఆర్ ఉంటారు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ ఆల్రెడీ ఉన్నారు. అడిషనల్ గా ఇంకేమేమి చేయాలి? ఈ దిశగా కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు.




2 లో

# మూడు పార్టీలకు కొత్త బాస్ లు..?



## ప్రెసిడెంట్ రేసులో ట్రంప్

జయభేరి, వాషింగ్టన్, మే 24:

అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో రిపబ్లికన్ పార్టీ తరపున డోనాల్డ్ ట్రంప్‌కు గట్టి పోటీ ఇచ్చిన నిక్కీ హేలీ ఎట్టకేలకు ట్రంప్‌కు మద్దతు ప్రకటించారు. రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో తాను ట్రంప్‌కే ఓటు వేస్తానని స్పష్టం చేశారు. హడ్సన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వాషింగ్‌టన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈమేరకు ప్రకటన చేశారు.నిక్కీ హేలీ అధ్యక్ష రేసులో రిపబ్లిక్ పార్టీ తరపున నిలిచారు. అయితే వివిధ రాష్ట్రాల్లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో ట్రంప్ కన్నా తక్కువ ఓట్లు సాధించారు. దీంతో చేసేది లేక పోటీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. చివరకు పార్టీ అభ్యర్థిగా ట్రంప్ ఖరారయ్యాడు. అయితే పోటీ నుంచి తప్పుకున్న నిక్కీ హేలీ.. ట్రంప్ గురించి ఒక్క మాట మాట్లాడలేదు. మద్దతు ఇస్తానని కూడా తెలుపలేదు. దీంతో చాలా మంది ఆమె మద్దతు ట్రంప్‌కు దక్కదని భావించారు. నిక్కీ మద్దతు దారులు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడతారేమో అన్న అనుమానాలు వచ్చాయి. కానీ ఎట్టకేలకు ఆమె మౌనం వీడారు. అనుమానాలను పటాపంచలు చేశారు. రిపబ్లికన్ పార్టీ ఏకతాటిపై ఉందన్న సందేశాన్ని ఇచ్చారు. హేలీ మాట్లాడుతూ అధ్యక్ష ఎన్నికల రేసులో తనకు అండగా నిలిచిన మద్దతుదారులను ట్రంప్ ఇపుపడు తనవైపు తిప్పుకోవాలని సూచించారు. వారి మద్దతు కూడగట్టడం

...మిగతాది 2 లో

## రేవంత్ వి బోగస్ మాటలు



జయభేరి, నల్గొండ:

వరంగల్‌నల్గొండఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నకిరేకల్ లో జరిగిన పార్టీ సన్నాహాక సమావేశంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రసంగించారు. కేటీఆర్ మాట్లాడుతూ... జీవో నంబర్ 46 గురించి ప్రధానంగా మాట్లాడాలె. ఆ జీవో ను మేము అధికారంలో ఉన్నప్పుడే రద్దు చేసేందుకు ప్రయత్నించాం. కానీ ఎన్నికల కోడ్ కారణంగా చేయలేకపోయాం. ఎవరికీ అన్యాయం చేసే ఆలోచన మాకు లేదు. పదేళ్లలో దాదాపు 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ గారి. అలాంటిది నిరుద్యోగులకు అన్యాయం చేస్తారా? జీవో నంబర్ 46 లో

...మిగతాది 2 లో



## మేడిగడ్డ బ్యారేజీపై ప్రభుత్వం తర్జన భర్జన

- అధికారుల నాన్చుడు ధోరణి పట్ల ఎటువంటి నిర్ణయం తీసుకోలేపోతోన్న ప్రభుత్వం
- త్వరలో మే డిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

జయభేరి, హైదరాబాద్ మే 24

నీటిపారుదలరంగంపై స మీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులతీరుపై ఆ గ్రహం వ్యక్తం చేశారు.మేడిగడ్డ బ్యారేజీ విషయంలో అధికారుల నాన్చుడు ధోరణి పట్ల ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేపోతోంది. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మే డిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మరోమారు ఇదే అం శంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం

...మిగతాది 2 లో



## ఢిల్లీ లిక్కర్ పాలసీ

### 27న చార్జిషీటు అన్న ఈడీ

జయభేరి, న్యూఢిల్లీ, మే 24:

ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై శుక్రవారం ఢిల్లీ హైకోర్టులో విచారణ సాగింది. ఆమె బెయిల్ పిటిషన్లపై ఈడీ కౌంటర్ దాఖలు చేసింది. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఈడీ తరఫు లాయర్లు కోర్టుకు తెలిపారు. మరోవైపు, సీబీఐ కేసులో బెయిల్ పిటిషన్లపై ఈ నెల 27న కౌంటర్ దాఖలు చేయనున్నట్లు సీబీఐ తెలిపింది. జూన్ 7న ఛార్జ్ షీట్ దాఖలు చేస్తామని వెల్లడించింది. కాగా, ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కవిత హైకోర్టులో పిటిషన్ వేశారు. పీఎంఎల్ఏ సెక్షన్ 19 ప్రకారం కవిత అరెస్ట్ చట్ట విరుద్ధమని ఆమె తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. దీంతో ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఈడీ, సీబీఐలకు కోర్టు నోటీసులు జారీ చేసింది.కవిత బెయిల్ పిటిషన్లపై వాదనలను న్యాయస్థానం ఈ నెల 27కి వాయిదా వేసింది. ఈడీ అరెస్ట్ చేసిన విధానం, కేసులో కవిత పాత్ర గురించి దర్యాప్తు సంస్థ చెప్పిన విషయాలపై కోర్టుకు కవిత తరపు న్యాయవాది వివరించారు. ఈ క్రమంలో

...మిగతాది 2 లో

## జరా భద్రం

హోటళ్లలో యదేచ్ఛగా కల్తీ ఆహారం



జయభేరి, హైదరాబాద్, మే 24:

సందర్భం ఏదైనా, వారం ఏదైనా భాగ్యనగరం హైదరాబాద్‌లో చాలా మంది రెస్టారెంట్‌కు వెళ్లాల్సిందే! ఉదయం బ్రేక్ ఫాస్ట్‌తో మొదలు మధ్యాహ్నం లంచ్, రాత్రికి డిన్నర్‌తో సహా అన్నీ హోటల్లోనే కడుపు నిండా తినేస్తారు. వినియోగదారుల

...మిగతాది 2 లో



## స్టాక్ మార్కెట్ కు ఇబ్బందులే

జయభేరి, ముంబై, మే 24,

దేశంలో ప్రస్తుతం అందరిచూపు ఎన్నికల ఫలితాలపైనే కొనసాగుతోంది. అసలు ఎన్నికలు ఇంకా పూర్తి కాకమునుపే స్టాక్ మార్కెట్లలో విన్నర్ గురించి భారీగా చర్చలు

...మిగతాది 2 లో

## 6వ విడత ఎన్నికలకు అంతా సిద్ధం



జయభేరి, న్యూఢిల్లీ, మే 24 :

దేశ వ్యాప్తంగా జూన్ 1వ రకు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో ఇప్పటికే 5 దశలు

...మిగతాది 2 లో



## మల్లారెడ్డికి మరో షాక్

జయభేరి, మేడ్చల్:

మాజీ మంత్రి మల్లారెడ్డికి మరో షాక్ తగిలింది. షామీర్ పేట్ మండలంలోని బొమ్రాసిపేట్ పెద్ద చెరువు పక్కనే ఉన్న సర్వే నెంబర్ 315,407,408 మాజీ మంత్రి మల్లారెడ్డి సంబంధించి 6 ఎకరాల భూమి ఉంది. అందులో ఎఫ్టిఎల్ లో ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించారని గతంలో మల్లారెడ్డి పై గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఉదయం ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు జెసిబిల సాయంతో చెరువులో నిర్మించిన ప్రహరీ గోడలను కూల్చి వేశారు.

# లోగుట్టు పెరుమాళ్ళకెరుక!

- అక్రమ వెంచర్లపై అధికారుల అలసత్వం
- ప్రభుత్వ నిబంధనలు గాలికి..
- వ్యాపారులకు ఆదాయం మున్సిపాలిటికి ఖర్చులు..

**జయభేరి, మేడ్చల్:**

ప్రభుత్వ అనుమతులు లేకుండా నిభంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్ పై మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు లోగుట్టు పెరుమాళ్ళకెరుక అనే చందంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ లే అవుట్లను ఆదిలోనే అపాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పై అనేక అనుమానాలు తావిస్తోంది. సామాన్యుడు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తే చర్యలు తీసుకునే అధికారులు అక్రమ వెంచర్ల విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిదిలోని మైసమ్మగూడలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కొందరు వ్యవసాయ భూమిని చదును చేసి నాలుగు వైపులా నాలుగు హద్దురాళ్ళు పాతి ప్లాట్లుగా మలిచి జోరుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగిస్తున్నారు. గతంలోనూ ఈ గ్రామంలోని పలు సర్వే నెంబర్లలో రియల్ వ్యాపారులు ఇదే తరహాలో వ్యవసాయ భూములను ప్లాట్లుగా మలిచి అమ్మకాలు జరిపి కోట్ల గడించారు. మైసమ్మగూడలో ఇంతలా అక్రమ వెంచర్ల ఏర్పాటు సాగుతున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని వారి సహకారంతోనే ప్లాట్ల వ్యాపారం జరుగుతుందని, ఇందులోనే పెద్ద మొత్తంలో మామూళ్ళు ముట్టాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.





**నిబంధనలు గాలికి**

ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టారీతిన వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. వెంచర్లు ఏర్పాటు చేసే స్థలంలో యజమానులు 30 ఫీట్ల వెడల్పు రోడ్లను నిర్మించాలి. రోడ్ల చివర్లో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీలను నిర్మించాలి. కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలి. ప్లాట్లు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకునే ప్రజలకు ఆహ్లాదం కోసం మున్సిపాలిటీ నిబంధనల మేరకు పార్కులను ఏర్పాటు చేయాలి. అందుకు సొంత ఖర్చులతో మొక్కలు నాటి అభివృద్ధి చేయాలి. దీని కోసం స్థానిక సంస్థలకు 10శాతం స్థలం వెంచర్ యజమానులు అప్పగించాలి. దీన్ని మున్సిపాటిటీలు పేర రిజిస్ట్రేషన్ చేయించాలి. ఈ ఏర్పాట్లు అన్ని చేశాక లే అవుట్ అనుమతులకు దరఖాస్తు చేయాలి. అధికారులు నిబంధనల మేరకు అభివృద్ధి జరిగిన పక్షంలో లే అవుట్ అనుమతులు మంజూరు చేస్తారు. అప్పుడు నిర్ణీత ఫీజును ప్రభుత్వానికి చెల్లించాలి. ప్రస్తుతం ఏర్పాటవుతున్న వెంచర్లలో ఎక్కడ కూడా పై నిబంధనలు అమలు కావడం లేదు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. అధికారులు, పాలకులు నిబంధనలను గాలికి వదిలి రియల్ వ్యాపారులతో కుమ్మక్కయ్యారని, అందుకే వెంచర్ల జోలికి పోవడంలేదని జోరుగా ప్రచారం జరుగుతోంది. పలు అక్రమ వెంచర్లలో అమాయకులకు అడ్డగోలు ధరలకు ప్లాట్లను విక్రయించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు.

**వ్యాపారులకు ఆదాయం మున్సిపాలిటీకి ఖర్చులు**

మైసమ్మగూడలో అక్రమ లే అవుట్ల కారణంగా రియల్ వ్యాపారులకు రూ. కోట్ల ఆదాయం వస్తుండగా మున్సిపల్ కార్యాలయా ఆదాయానికి గండి పడటమే కాకుండా ఖర్చులు అవుతున్నాయి. వ్యాపారులు పంటపొలాలను ప్లాట్లుగా మార్చే సమయంలో కనీస వసతులైన డ్రైనేజీ, రోడ్లు, ఇతర వసతులు కల్పించకుండానే అమ్మకాలు జరిపి చేతులు దులుపుకోగా వాటిని కోనుగోలు చేసిన వారు సైతం అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో ఆ భవనంలో హాస్టల్ మొదలైన తర్వాత వాటిలో ఉండే విద్యార్థులకు నీటి వసతి, డ్రైనేజీ, రోడ్ల సమస్య తలెత్తుతుంది. అక్రమ లే అవుట్లలో ఆదిలోనే ఆపాల్సిన అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడకపోవడం, అక్రమ నిర్మాణాలకు ప్రోత్రహిస్తుండడంతో అనంతరం సమస్యలు వచ్చినప్పుడు మున్సిపల్ కార్యాలయమే సమస్యల పరిష్కారానికి నిధులు వెచ్చించాల్సి వస్తుంది.మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లే అవుట్లు చేపడుతున్న వారిని అధికారులు నిలువరించకపోవడంతో పాటు భవిష్యత్లో ఆ లేఅవుట్ లకు మున్సిపల్ వ్యయం వెచ్చించాల్సి వస్తున్నా అధికారులు ఎందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారంటూ మున్సిపల్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు కల్పించాలి

- శామీర్ పేట్ మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**జయభేరి, మే 24:**

ధాన్యం సేకరణలో రైతులను ఎలాంటి ఇబ్బందులుకు గురి చేయవద్దని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. శామీర్ పేట్ మండల కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం రైతులతో కాసేపు ముచ్చటించారు. గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంటున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకవచ్చిన దాన్యాన్ని వెంటనే తూకం వేయాలని అక్కడి సిబ్బందికి సూచించారు. రైతులు విక్రయించిన దాన్యానికి డబ్బులు రైతుల ఖాతాల్లో ఎన్ని రోజులకు పడుతున్నాయి అనే విషయాలను అడిగారు. రైతులకు అందుబాటులో మంచినీటి వసతి, సేద తీరేందుకు వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఎంత మేరకు దాన్యం సేకరించారు. ఇంకా ఎంత వరకు దాన్యం వస్తుంది అనే విషయాలను సీఈవో నర్సింలును అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కుమార్, వీఆర్ఏ స్వామి,సీఈవో నర్సింలు, తదితరులు ఉన్నారు.



## అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు

- డీఎల్ పీవో సాంబిరెడ్డి
- శామీర్ పేట మండలంలో అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించిన అధికారులు



**జయభేరి, మే 24:**

అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే ఊరుకునేది లేదని మేడ్చల్ జిల్లా పంచాయతీ అధికారి సాంబిరెడ్డి హెచ్చరించారు. శామీర్ పేట్ మండలంలోని సెలబ్రెటీ విల్లా ఓనర్స్ మ్యుచువల్ అడెడ్ కో ఆపరేటివ్ సొసిటి లిమిటెడ్ ఫిర్యాదు మేరకు జిల్లా పంచాయితీ అధికారులు విచారణ చేపట్టారు.అనంతరం డిఎల్ పివో ఆదేశాల మేరకు రహదారికి అడ్డుగా ఉన్న ప్రహరీ గోడను తొలగించారు. అదేవిధంగా బొమ్మరాశిపేట చెరువులోని ఎఫ్ టీ ఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను సైతం తొలగించారు. ఈ సందర్భంగా డీఎల్ పీవో సాంబిరెడ్డి మాట్లాడుతూ అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తదుపరి కూల్చివేతలు జరిపామని తెలిపారు. ఇకపై ఎవరు కూడా అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితె కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సునీత, ఆర్ ఐ కుమార్, పంచాయితీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనలు

- బేంబేలెత్తుతున్న ప్రజయ్ వాసులు
- మూడు రోజుల్లో దాదాపు 40 తులాల బంగారం, కిలోకు పైగా వెండి, రూ. 2 లక్షలు పైగా నగదు అపహరణ



**జయభేరి, మే 24:**

వరుస దొంగతనలతో ప్రజలు బేంబేలెత్తుతున్నారు. ఒకే కాలనిలో వరుసగా మూడు చోరీలు. బంగారం, వెండితో పాటు కరిదైనా వస్తువులు ఆపహరణకు గురయ్యాయి. ఈ సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. మజీద్ పూర్ గ్రామ పరిధిలోని ప్రజయ్ హోమ్స్ లో నివాసం ఉంటున్న అనిల్ కుమార్ యాదవ్ ఈ నెల 20 వ పనిమీద ఉరిళ్లారు. తిరిగి ఇంటికి వచ్చి చూడగా అప్పటికే తాళం విరగొట్టబడి ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు చొరకి పాల్పడినట్లు గుర్తించిన తాను వెంటనే పోలీస్ లకు సమాచారం అందించారు. నెక్లేస్, లాంగ్ చైన్, బంగారు గొలుసులు, కమ్మలు బుట్టలు దాదాపు 12 నర తులాల బంగారం, అర కిలో వెండి తో పాటు రూ. 65 వేలు, ఒక లాప్ టాప్ చోరీకి గురైనట్లు పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా అదే కాలనీలో తాళం వేసి ఉన్న మరో రెండు ఇండ్లలో చోరీ చేసిన దుండగులు శ్రీనివాస్ ఇంట్లో 30 తులాల బంగారం, కిలోకు పైగా వెండి, రూ. 92 వేలు, షఫీ ఇంట్లో రూ. 50 వేలు, ఒక సెల్ ఫోన్ చోరీకి గురైనట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ లు వెల్లడించారు.





## పేద ప్రజలకు సీఏంఆర్ఎఫ్ ఒక వరం

- 45 వేల రూపాయల సీఏంఆర్ఎఫ్ ను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే

రామంతపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ కాలనీలో నివాసముంటున్న రమేశ్ అనే వ్యక్తి హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ చికిత్స నిమిత్తం 45 వేల రూపాయల LOC ని ఇవ్వడం జరిగింది. వారు పేద కుటుంబం కావడంతో తమ కుటుంబాన్ని ఆదుకోవాలని BRS పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు కోరగా వారు వెంటనే స్పందించి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సీఎం సహాయనిధి నుండి LOC మంజూరు చేయించడం జరిగింది.

## కేటీఆర్ కు ఇమామే జామీన్ కట్టిన మొహమ్మద్ అఫ్రోజ్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఉప ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మహమ్మద్ అఫ్రోజ్ కేటీఆర్ కి ఇమామే జమీన్ కట్టి స్వాగతం పలికారు అఫ్రోజ్ ను అభినందించిన కేటీఆర్.

## కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేయ్యొద్దని విజ్ఞప్తి

**జయభేరి, మేడిపల్లి :**




పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 23వ డివిజన్ సాయినగర్, న్యూ సాయినగర్ కాలనీవాసులు జనావాసాల మధ్య కళాశాలలు, హాస్టళ్లు ఏర్పాటుచేసి కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేయ్యొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సాయినగర్ కాలనీలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న మైనార్టీ గురుకుల కళాశాల ఏర్పాటుపై కాలనీవాసులు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం మేడిపల్లి బండి కన్వెన్షన్ హాల్లో కాలనీవాసులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం స్థానిక కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, బీజేవైఎం మేడ్చల్ జిల్లా నాయకులు బండారు పవన్ రెడ్డి, కాలనీల అధ్యక్షులు, కాలనీవాసులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్పోరేటర్ మధుసూదన్ రెడ్డి, పవన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యాలయాలకు మేం వ్యతిరేకం కాదని కానీ కాలనీలో జనావాసాల మధ్య మైనారిటీ గురుకుల కళాశాల ఏర్పాటు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. 25 ఫీట్ల రోడ్డులో ఐదు అంతస్తుల భవన నిర్మాణమే తప్పు, పార్కింగ్ లేదు, భవన యజమాని డబ్బే ప్రధానంగా జనం పడే ఇబ్బందులతో సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. కళాశాల ఏర్పాటును ప్రభుత్వం విరమించుకోకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కాలనీ వాసులు మాట్లాడుతూ.. ఇక్కడ కాలేజీలు, బాలుర, బాలికల హాస్టళ్లు ఉండడంతో గుంపులు గుంపులుగా చేరి రోడ్లపై అసభ్య ప్వర్తనలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, కాలనీలకు వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి ప్రవర్తన మా పిల్లలపై పడుతుందని అన్నారు. ఇప్పటికైనా మైనారిటీ విద్యాశాఖ డైరెక్టర్లు, చైర్మెన్లు పునరాలోచన చేసి అన్ని సౌకర్యాలు కలిగిన మంచి ప్రదేశంలో కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. లేదంటే వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఏనుగుల రాకేష్ రెడ్డిని శాసనమండలికి పంపించాలి

**జయభేరి, దేవరకొండ :**



ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని శాసనమండలికి పంపించాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సన్నాహక సమావేశం లో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డికి బుద్ధి రావాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించి బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ కు అండగా ఉండాలి అని కోరారు.సాధ్యం కానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని తగిన గుణపాఠం చెప్పాలంటే పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి అని కోరారు. దేవరకొండ నియోజకవర్గం లో అత్యధికంగా గెలాక్సీ రేట్లు రైతు బిడ్డలే కాబట్టి రైతు బిడ్డగా వచ్చిన రాకేష్ రెడ్డి కే మనమందరం కష్టపడి గెలిపించాలని కోరారు.ప్రశ్నించే గొంతును అడ్డుపెట్టుకొని బ్లాక్మెయిల్ చేస్తూ కోట్లు సంపాదించిన అవినీతి పరుడు తీన్మార్ మల్లన్న అని గ్రాడ్యుయేట్లు గుర్తుంచుకోవాలని కోరారు.

ఈ ఎన్నికల్లో అవినీతిపరుడు తీన్మార్ మల్లన్నను పక్కనపెట్టి అవినీతి మరకలేని, విద్యావంతుడు ఏనుగుల రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు రవీంద్ర కుమార్, గువ్వల బాలరాజు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి



## గ్రామస్థాయి పర్యటన ఎంతో ఉపయోగపడుతుంది

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :**

అసిస్టెంట్ సెక్షన్ అధికారులు గ్రామస్థాయి పర్యటన ఉద్యోగి జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. జిల్లాలో ఐదు రోజుల పర్యటకు విచ్చేసిన కేంద్ర అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందంతో శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీ నుండి 24వ తేదీ వరకు 27 మంది అధికారులు జిల్లాలోని భూపాలపల్లి, కాటారం, మహాదేవపూర్, ఘన్ పూర్, రేగొండ మాండలాల్లోని గొర్లవీడు, గంగారం, కాళేశ్వరం, చల్పూర్, కొడవటంచ గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారని పర్యటన ఎలా ఉంది, ఏమేమి అంశాలు గమనించారని అడిగి తెలుసుకున్నారు. మారుమూల గ్రామలున్న జిల్లాలో పర్యటించి ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం చాలా సంతోషమని అన్నారు. 72 శాతం అటవీ భూములున్న ఈ జిల్లాలో పంటల సాగు పరిశీలనపై అవగాహన పొందడం మీ భావి ఉద్యోగ జీవితానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి మారుమూల జిల్లాకు పర్యటనకు విచ్చేసినందుకు ఆయన అధికారులను అభినందించారు. గ్రామస్థాయిలో పరిపాలన గ్రామ పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ చేస్తారని, జిల్లాలో 241 గ్రామ పంచాయతీలుండగా 236 మంది కార్యదర్శులు పని చేస్తున్నారని 5 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. 2023 సంవత్సరం జులై వచ్చిన భారీ వర్షాల వల్ల మొరంచపల్లి, వెంకటేశ్వర్లు పల్లి గ్రామాల్లో చెరువులు దెబ్బతిన్నాయని మరమ్మతులు కు 69 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలో పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 420.ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లాకు సరిహద్దున.మహారాష్ట్ర, చత్తిష్ ఘడ్ జిల్లాలున్నాయని వివరించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మహాదేవపూర్, కాటారం, మహా ముత్తారం మండలాలకు గోదావరి నది నుండి నీటిని తరలించి వ్యవసాయానికి సమృద్ధిగా నీరు అందించేందుకు చెరువులను నింపానున్నమని తెలిపారు. ఈ ప్రాంతం విభిన్న వర్గాల ప్రజలతో మమేకమై ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో తెచ్చేందుకు 2 కోట్ల రూపాయల తో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఉద్యోగ జీవితంలో మంచిగా రాణించి ప్రజల మన్ననలు పొందాలని శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఐదు రోజులు పర్యటన ఎంతో సంతృప్తినిచ్చిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునే అవకాశం కలిగిందని, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పర్యటనకు మంచి ఏర్పాట్లు చేసారని, తమ పర్యటనలో ప్రజలు చక్కటి సహకారం అందించి లబ్దిపొందిన పథకాల గురించి తెలిపారని అధికారుల బృందం తెలిపారు. ఈ సమావేశంలో డిపిఓ నారాయణ రావు, డా మర్రి చెన్నరెడ్డి మానవ వనరుల విభాగం ప్రోగ్రాం మేనేజర్ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు దీటుగా వైద్య సేవలు అందించాలి..

- అత్యుత్తమ సేవలతోనే మంచి గుర్తింపు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- హుజురాబాద్ ప్రభుత్వ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం సందర్శన



**జయభేరి, హుజురాబాద్ :**

ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ దవాఖానల్లో వైద్య అధికారులు, సిబ్బంది సేవలందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. దాదాపు రెండు గంటల పాటు వైద్య సేవలను పర్యవేక్షించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. డాక్టర్లు సిబ్బంది మంచిగా సేవలందిస్తు న్నారా.. లేదా . అని అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ కేంద్రం, ఆపరేషన్ థియేటర్ మందులు నిల్వ ఉంచే గది, మెటర్నిటీ వార్డు, లేబర్ రూమ్ తో పాటు పలు వార్డులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలతోనూ మాట్లాడారు. వైద్య సేవలకు సంబంధించి వైద్యాధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రైవేటు దవాఖాన కంటే ప్రభుత్వ దవాఖానల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అత్యుత్తమ సేవలతోనే ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని చెప్పారు. సాధారణ ప్రసవాలు పెరిగేలా కృషి చేయాలని సూచించారు. రోగులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందించాలని పేర్కొన్నారు. మందులకు కొరత లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని, ఎమర్జెన్సీ మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా అదనంగా వైద్య సిబ్బందిని నియమించేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిరంతరం విద్యుత్ ఉండేలా చూసుకోవాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షణ జరపాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. దవాఖానకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని వైద్యాధికారులకు సూచించారు. వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఎంతమందికి పరీక్షలు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దాదాపు 500 మందికి పరీక్షలు చేస్తున్నామని సిబ్బంది వివరించారు. అదేవిధంగా ఇంక్యుబేటర్ గదిని సందర్శించి అందులో చికిత్స పొందుతున్న చిన్నారులను పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వైద్య సేవల్లో నిర్లక్ష్యం పనికి రాదని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎల్లవేళలా ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ బీ చందు, ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ రాజేందర్ రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో సునీత, వైద్యులు శ్రీకాంత్ రెడ్డి, వాణిలత, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్య సంరక్షణ మన మొబైల్ ఫోన్‌లలో ఉంది

- పర్సనలైజ్డ్ మెడిసిన్ (వ్యక్తిగతీకరించిన ఔషధం) అనేది వేగంగా ఊపందుకుంటున్న కొత్త విషయం: డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ సీఈఓ దీపక్ సప్రా
- రాబోయే 5 సంవత్సరాలలో, ప్రపంచ వ్యాప్తంగా 15 నుండి 20 కొత్త పర్సనలైజ్డ్ మందులు రాబోతున్నాయి. భారతదేశం కూడా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా ఈ విషయంలో వేగంగా పురోగమిస్తోంది: దీపక్
- కొత్త ఔషధ ఆవిష్కరణకు 10 నుండి 15 సంవత్సరాలు అవసరం, చాలా డబ్బు-2 బిలియన్ US $ కూడా అవసరం, ఆ తర్వాత కూడా, విజయం యొక్క సంభావ్యత 10,000లో 1. టెక్నాలజీతో ఆధారితమైన ఇన్నోవేషన్ సహకారం వల్ల డ్రగ్స్‌ని వేగంగా మరియు తక్కువ ఖర్చుతో కనుగొనవచ్చు: దీపక్ సప్రా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ CEO
- భారతదేశం తన లాభాలలో కేవలం 0.8% R & D కోసం ఖర్చు చేస్తే, దక్షిణ కొరియా 5. 2% ఖర్చు చేస్తుంది: సునీల్




**జయభేరి, హైదరాబాద్, మే 24:**

సాంకేతికత వేగంగా, సమర్థవంతంగా మరియు చౌకగా కొత్త డ్రగ్స్ ఆవిష్కరణను అనుమతిస్తుంది అని DXEM 2024లో ప్రారంభ ప్రసంగం చేస్తూ డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ CEO దీపక్ సప్రా అన్నారు. ఇంజనీరింగ్, తయారీ రాగం ప్రయాణంలో డిజిటల్ లోకి పరివర్తనపై నాయకత్వ సమావేశం నిర్వహించబడింది. ఇందులో సంబంధిత పరిశ్రమలకు అవగాహన కల్పించడాం జరిగింది. ఇది శుక్రవారం నాడు HICC మాదాపూర్‌లో జరిగనిది. దీనిని హైదరాబాద్‌కు చెందిన ప్లూరల్ టెక్నాలజీ సామాజిక బాధ్యతగా నిరవహించింది. ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు చెందిన ప్రముఖ నాయకుడు దీపక్ సప్రా మాట్లాడుతూ, AI, మెషిన్ లెర్నింగ్ వంటి అనేక కొత్త తరంగాల సాంకేతికతలతో, ఔషధ, మాలిక్యులర్ డేటా రెండింటిలోనూ విస్తృతమైన డేటాను స్వయంచాలకంగా సంక్లిష్ట నమూనాలను రూపొందించడానికి ఉపయోగించుకోవచ్చు. ఇది ఔషధ ఆవిష్కరణ ప్రక్రియను చాలా సులభతరం చేస్తుంది. వేగంగా చేస్తుంది. అలాగే శరీరంలో మందులు ఎలా ప్రవర్తిస్తాయో అంచనా వేయడానికి, అనేక ప్రారంభ ప్రయోగాలను అనుమతిస్తుంది.

ఇంకా మాట్లాడుతూ.. డ్రగ్స్ ఆవిష్కరణ చాలా క్లిష్టమైన వ్యవహారమని అన్నారు. దీనికి 10 నుండి 15 సంవత్సరాల సమయం పడుతుంది. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇది US $ 2 బిలియన్, లేదు INR 16000 కోట్లు కరచుఅవుతుంది. చాలా శ్రమ తర్వాత, విజయం యొక్క సంభావ్యత 10,000 లో 1 మాత్రమే, సంభావ్యత 30% కంటే ఎక్కువ ఉండవు. ఆ తర్వాత కూడా, రెగ్యులేటర్లచే కంపెనీలపై ధరల నియంత్రణ ఉంటుంది. ఇది మరొక సవాలు. ఈ సవాళ్లను పరిష్కరించడానికి కేవలం కొన్ని మార్గాలు మాత్రమే ఉన్నాయి. అవే ఇన్నోవేషన్ (సృజనాత్మకత), టెక్నాలజీ ద్వారా ఆధారితమైన సహకారం. మన ఆరోగ్య సంరక్షణ మన మొబైల్ ఫోన్‌లలో ఉంది. అతిపెద్ద డయాగ్నస్టిక్ పరికరం మన మొబైల్ ఫోన్, మనం దానిని ఎందుకు ఉపయోగించకూడదు? ఇది పెద్ద డయాగ్నస్టిక్ ల్యాబ్‌ను మన అరచేతిలో అమరివుంటుంది. ఇది ఎల్లప్పుడూ మీతో ఉంటుంది. మీ నీడలా మిమ్మల్ని అనుసరిస్తుంది అని ఆయన అన్నారు.

ఔషధ ఆవిష్కరణలో సాంకేతికత పాత్రపై తన అభిప్రాయాన్ని నిరూపించడానికి అతను వ్యక్తిగతీకరించిన ఔషధం గురించి మాట్లాడాడు, అదే వ్యాధితో బాధపడుతున్న వివిధ వ్యక్తులకు వేర్వేరు మందులను అందించే ఖచ్చితమైన ఔషధంగా అతను దానిని అభివర్ణించాడు. ఔషధం వ్యక్తిగత రోగికి అతని లేదా ఆమె ఊహించిన ప్రతిస్పందన లేదా వ్యాధి ప్రమాదం ఆధారంగా రూపొందించబడింది. ఇది కొత్త విషయం కాదు. ఇది ఒక దశాబ్దానికి పైగా ఉనికిలో ఉంది. అయితే అది ఇప్పుడు పెద్ద ఎత్తున పునరాగమనం చేస్తోందని దీపక్ సప్రా అన్నారు. అతను MYCIN, IBM వాట్సన్ వంటి కొన్ని ఉదాహరణలను పంచుకున్నాడు. MYCIN అనేది అంటు వ్యాధి నిర్ధారణ కోసం జ్ఞానఆధారిత సంప్రదింపుల కార్యక్రమం. ఈ సంప్రదింపు వ్యవస్థ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉన్న రోగులకు రోగనిర్ధారణ మరియు చికిత్స ఎంపికలో వైద్యులకు సహాయం చేయడానికి రూపొందించబడింది. దానితో పాటు దాని సలహాను సమర్థించడానికి లేదా వినియోగదారుకు అవగాహన కల్పించడానికి సాధారణ ఆంగ్ల ప్రశ్నలకు సమాధానం ఇవ్వగల వివరణ వ్యవస్థను అందిస్తుంది. అసలు వైద్యుడి కంటే ఇది బాగా చేసిందని నమ్ముతారు అని ఆయన అన్నారు.

IBM వాట్సన్ రోగి డేటాను విశ్లేషించడం మరియు నిర్దిష్ట పరిస్థితిని సూచించే నమూనాలను గుర్తించడం ద్వారా వ్యాధులను నిర్ధారించడంలో వైద్యులకు సహాయం చేయడానికి ఉపయోగించబడుతుంది. రెండూ రోగుల డేటాపై పనిచేసే విప్లవాత్మక ఉత్పత్తులు. కానీ దురదృష్టవశాత్తు అవి యూజర్ ఫ్రెండ్లీ కానందున విఫలమయ్యాయి అని ఆయన తెలిపారు. పాశ్చాత్య దేశాల్లోనే కాకుండా ఇక్కడ భారతదేశంలో వ్యక్తిగతీకరించిన మందులపై పరిశోధన జరుగుతుందని దీపక్ సప్రా తెలిపారు. కార్ టి, ప్రత్యేకమైన క్యాన్సర్ వ్యక్తిగత ఔషధం, ఇప్పుడు ప్రాబల్యం పొందుతోంది. రాబోయే ఐదేళ్ల సమయంలో కనీసం 15 నుండి 20 కొత్త డ్రగ్స్‌ని ప్రపంచం చూస్తుందని దీపక్ తెలిపారు. మరిన్ని ఫార్మాస్యూటికల్ కంపెనీలు R & D కోసం ఎక్కువ శాతం మొత్తాన్ని ఖర్చు చేస్తున్నాయి. కొన్ని తమ ఆదాయంలో 48% వరకు ఖర్చు చేస్తున్నాయి. కొన్ని ఇంకా ఎక్కువ ఖర్చు చేస్తున్నాయని చెప్పారు. డ్రగ్ డిస్కవరీ ప్రక్రియను ఆటోమేట్ చేయడం ద్వారా, మీరు మంచి డ్రగ్ అభ్యర్థులను గుర్తించడానికి అవసరమైన సమయాన్ని, వనరులను తగ్గించవచ్చు, అన్నారాయన. నేను నుండి మనంగా, అనారోగ్యం నుండి ఆరోగ్యంగా మారడానికి సాంకేతికత సహాయపడుతుంది. సాంకేతికత ఆధారిత నిర్ణయం తీసుకోవడానికి అవసరమైన డేటా కీలకం. డేటా చాలా పెద్దది, ఒక వ్యక్తి ప్రతి సంవత్సరం 1100 టెరాబైట్ల డేటాను ఉత్పత్తి చేస్తాడు. ఆ డేటాను విశ్లేషించడంలో శక్తి ఉంది అని ఆయన తెలిపారు.

అంతేకాకుండా, క్లినికల్ ట్రయల్స్‌లో ఉపయోగించే జంతువులను అనుకరణ మోడ్‌ల ద్వారా భర్తీ చేయవచ్చని దీపక్ తెలిపారు. AI, సాంకేతికతను ఆప్టిమైజ్ చేయవచ్చు. దీని వల్ల 25 నుంచి 30% సమయం ఆదా అవుతుంది. USFDA (ది ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (FDA), యూరోపియన్ మెడిసిన్స్ ఏజెన్సీ (EMA), సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (CDSCO) వంటి నియంత్రకాలు ఇప్పుడు ఔషధ ఆవిష్కరణలో సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తున్నాయి. సాంకేతికత యొక్క వేగం చాలా ఎక్కువ నియంత్రణలో ఉంది. నియంత్రణ సంస్థలు సాంకేతికత యొక్క వేగాన్ని అందుకోవాల్సిన అవసరం ఉందని, ప్రపంచంలోని ప్రతి సీరియస్ రెగ్యులేటరీ బాడీ ఈ విషయం చాల ఉత్సాహంగా స్పందిస్తుందని అన్నారు.

CIM డేటా యొక్క CEO, ప్రెసిడెంట్ పీటర్ బిలెల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై కీలక ప్రసంగం చేస్తూ డిజిటల్ ఎనేబుల్‌మెంట్ ఎండ్‌టుఎండ్ కనెక్టివిటీతో మొదలై డిజిటల్ స్కిల్స్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ముగుస్తుందని అన్నారు. ప్రొడక్ట్ లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్ (PLM), ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ సేవలలో ప్రత్యేకత కలిగిన కంపెనీ ప్లూరల్ టెక్నాలజీ వ్యవస్థాపకుడు & CEO సునీల్ సవరం ముందుగా ప్రారంభ వ్యాఖ్యలు చేస్తూ, మీరు డిజిటల్‌గా మారకపోతే, మీరు డిజిటల్‌గా మారిన వారిచే వ్యాపారం లో తెరమరుగైపోతారన్నారు అన్నారు. ఇది షేప్‌అప్ లేదా షిప్‌అవుట్ లాంటిది. మీ వ్యాపారాన్ని ఆటోమేట్ చేయండి మరియు ఎలివేట్ చేయండి. మీరు సాంప్రదాయ పద్ధతిలో కొనసాగితే మీరు పోటీతత్వాన్ని కోల్పోతారు. వృద్ధి చెందండి, అదృశ్యం కాదు. కంపెనీలు అభివృద్ధి చెందడానికి మరియు మరింత పోటీగా మారడానికి సహాయం చేయడమే మా లక్ష్యం అన్నారు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం, తయారీలో డిజిటలైజేషన్‌ను స్వీకరించడం వల్ల 2025 నాటికి భారతదేశ జిడిపికి 1.04 ట్రిలియన్ డాలర్లు జోడించవచ్చని, ఇది ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహాన్ని సూచిస్తుందని సునీల్ తెలిపారు.

దక్షిణ కొరియా తన లాభాలలో 5.2% R & D కోసం ఖర్చు చేస్తుంది. దీనికి వ్యతిరేకంగా భారతదేశం కేవలం 0.8% ఖర్చు చేస్తుంది. కాబట్టి, టెక్నాలజీలో పెట్టుబడి పెట్టడం, మీ ఇంజనీరింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం మంచిది. సాంకేతికత శక్తితో అభివృద్ధి చెందండి మరియు అదృశ్యం కాదు, అని ఆయన చెప్పాడు. రోజంతా జరిగిన సమ్మిట్‌లో ప్యానల్ చర్చలు జరిగాయి. కొన్ని విజయవంతమైన కేస్ స్టడీస్ చర్చించబడ్డాయి. ఇంజనీరింగ్, తయారీ రంగాలకు చెందిన 100కి పైగా పరిశ్రమలు పాల్గొన్నాయి.




# నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా

- రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
- దొంగతనాల నివారణకు నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి
- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**జయభేరి, జగిత్యాల:**



నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. గుర్తుతెలియని మృతదేహాలు దొరికినప్పుడు కేసు నమోదు చేయగానే వెంటనే ఫోటోలు సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సూచించారు దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ పర్సన్ ఉంటే రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి మిస్సింగ్ కేసులను ఛేదించవచ్చని సూచించారు.దోపిడీ, దొంగతనాలు ఇతర రకాల నేరాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పాటు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర నియంత్రణ చర్యలలో కీలక పాత్ర పోషించే సి సి కెమెరాల ఏర్పాటు లో ప్రజలకు సీసీ కెమెరాల ఉపయోగలపై అవగాహన కలిగిస్తూ ప్రజలను, వ్యాపారులను భగస్వామ్యులను చేయాలని, జిల్లాలో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు ఎన్ని ఉన్నాయి, ఎన్ని కెమెరాలు పని చేయు స్థితిలో ఉన్నాయి. ఇంకా ఎన్ని ప్రదేశాల్లో అవసరం ఉన్నాయో పూర్తి వివరాలు సేకరించాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. వివిధ జిల్లాల నుండి జిల్లాకు వచ్చే గంజాయి మూలలను,కీలక వ్యక్తులను గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.. లోక్ అదాలత్ దృష్ట్యా పోలీస్ అధికారులు రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు..జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయాలకు పాల్పడే విక్రయదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదు చేస్తాము అని తెలిపారు. మరియు సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు నిబంధనలకు లోబడి వ్యాపారాలు చేసుకోవాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతులకు అందించాలని సూచించారు. మార్కెట్లో బిటి3 పత్తి విత్తనాలకు ఎలాంటి పర్మిషన్ లేదు అనుమతి లేని విత్తన విక్రయాల దారులవద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. మరియు విత్తనా డీలర్లుల వద్ద నే విత్తనాలు కొనుగోలు చేయలని, తప్పనిసరిగా బిల్ అడిగి తీసుకోవాలని తెలిపారు, మరియు గ్రామాల్లోకి వచ్చి విత్తనాలు.అమేవారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని తెలిపారు, ఎవరైనా గ్రామాల్లో కి వచ్చి విత్తనాలు అమ్ముచుంటే ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేదని వాటిని కొన వద్దని సూచించారు. గ్రామాల్లోకి వచ్చి ఎవరైనా విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయ వద్దని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు/వ్యవసాయ అధికారుల కు తెలపాలని లేదా డయల్ 100 కాల్ చేసి తెలిపినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గారు తెలిపినారు. ఈ యొక్క నకిలీ విత్తనాల నివారణ కోసం స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క టీం జిల్లాలో వ్యవసాయ అధికారులను సహాయంతో అన్ని ఎరువుల దుకాణంలో తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీలు రవీందర్ కుమార్ , రఘు చందర్,ఉమామహేశ్వర రావు,రంగా రెడ్డి, వ్యవసాయ అధికారులు, డీసీఆర్బీ, సీసీఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రఫీక్ ఖాన్, సి.ఐ లు, ఎస్.ఐ లు,డీసీఆర్బీ,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

చెపాక్ గడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుతం చేసింది. ఐపీఎల్ చరిత్రను తిరగరాసిన కమిన్స్ సేన క్వాలిఫయర్ 2లో సూపర్ విక్టరీతో ఫైనల్‌కు దూసుకెళ్లింది. క్వాలిఫయర్ 1లో ఓటమి నుంచి తేరుకొన్న హైదరాబాద్.. రాజస్థాన్ రాయల్స్‌కు తమ అసలైన ఆట చూపించింది. ఇంప్యాక్ట్ ప్లేయర్ షహ్‌బాజ్ అహ్మద్(3/23), అభిషేక్ శర్మ (2/24)లు తిప్పేయడంతో క్వాలిఫయర్ 2లో రాజస్థాన్ టాప్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. రాంచీ టెస్టు హీరో ధ్రువ్ జురెల్(55 నాటౌట్) ఒంటరి పోరాటం చేసినా ఓటమి తప్పించలేకపోయాడు. మే26న జరిగే టైటిల్ పోరులో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది.



# ఫైనల్లో సన్‌రైజర్స్

## చెపాక్‌లో తిప్పేసిన షహ్‌బాజ్, అభిషేక్..

ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో రికార్డులు బద్దలు కొట్టిన సన్‌రైజర్స్ నాకౌట్ పోరులో సత్తా చాటింది. భారీ స్కోర్ కొట్టకపోయినా ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టింది. 176 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకొని కోల్‌కతాతో ఆదివారం(మే 26) ఫైనల్ ఫైట్‌కు సిద్ధమైంది. సన్‌రైజర్స్ నిర్దేశించిన స్వల్ప ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ హిట్టర్లు విఫలయయ్యారు. ఓపెనర్ కార్‌డ్‌మర్(10)ను కమిన్స్ వెనక్కి పంపి తొలి బ్రేక్ ఇచ్చాడు. 24 వద్ద తొలి వికెట్ పడినా .. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(42) జోరు తగ్గించలేదు. భువనేశ్వర్ వేసిన ఆరో ఓవర్లో రెచ్చిపోయాడు. తన బ్యాట్ పవర్ చూపిస్తూ సిక్సర్, ఫోర్, ఫోర్, ఫోర్ బాదాడు. దాంతో, 6 ఓవర్లకు రాజస్థాన్ వికెట్ నష్టానికి 51 పరుగులు చేసింది. అయితే.. అంతా ఆ తర్వాతి నాలుగు ఓవర్లోనే సీన్ మొత్తం మారిపోయింది.

**3 పరుగుల వ్యవధిలో..**

ఒకదశలో 65/2 తో ఉన్న రాజస్థాన్ ఒక్కసారిగా పడిపోయింది. అభిషేక్, షహ్‌బాజ్ విజృంభణతో వరుసగా వికెట్లు కోల్పోయింది. తొలుత డేంజరస్ యశస్వీని షహ్‌బాజ్ ఔట్ చేయగా.. మరో మూడు పరుగుల వ్యవధిలోనే సంజూ శాంసన్(10)ను అభిషేక్ బోల్తా కొట్టించి హైదరాబాద్‌ను పోటీలోకి తెచ్చాడు. ఆ తర్వాతి ఓవర్లో షహ్‌బాజ్ ఈ సీజన్‌లో భీకర ఫామ్‌లో ఉన్న రియాన్ పరాగ్(6)ను డగౌట్‌కు చేర్చి రాజస్థాన్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. 79 పరుగులకే ఐదు వికెట్లు పడిన దశలో.. ఇంప్యాక్ట్ ప్లేయర్ షిమ్రన్ హెట్‌మైర్(4) ఉన్నాడనే భరోసా. కానీ, అతడు సైతం దంచలేక అభిషేక్ ఓవర్లో బౌల్డయ్యాడు. ఆ తర్వాత రొవ్‌మన్ పావెల్(6) స్లోగా ఆడినా ధ్రువ్ జురెల్(55 నాటౌట్) బౌండరీలతో చెలరేగాడు. ఏడో వికెట్‌కు 32 రన్స్ జోడించి భయపెట్టాడు. అయితే.. ఈ జోడీని నటరాజన్ విడదీసి హైదరాబాద్‌ను గెలుపు వాకిట నిలిపాడు. ఆఖరి ఓవర్లో నటరాజన్ 5 రన్స్ ఇవ్వడంతో హైదరాబాద్ 36 పరుగుల తేడాతో గెలుపొందింది. క్వాలిఫయర్ 1లో దారుణ ఓటమి నుంచి పాఠం నేర్వని సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు క్వాలిఫయర్ 2లోనూ తడబడ్డారు. ఓపెనర్లు ట్రావిస్ హెడ్(34), అభిషేక్ శర్మ(12)లు జోరు చూపించలేకపోయారు. రాహుల్ త్రిపాఠి(37) తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. ఆ తర్వాత హెన్రిచ్ క్లాసెన్(50) మరోసారి ఆపద్బాంధవుడి అవతారమెత్తాడు. ఓ వైపు వచ్చినవాళ్లు వచ్చినట్టు పెవిలియన్‌కు క్యూ కడుతున్నా.. ఒంటరి పోరాటంతో జట్టుకు భారీ స్కోర్ అందించాడు. చివర్లో ఇంప్యాక్ట్ ప్లేయర్ షహ్‌బాజ్ అహ్మద్(18) సాధికారిక ఇన్నింగ్స్‌తో హైదరాబాద్ నిర్ణీత ఓవర్లలో దాంతో, హైదరాబాద్ 9 వికెట్ల నష్టానికి 175 కొట్టింది. రాజస్థాన్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్(345), అవేశ్ ఖాన్(327)లు మూడేసి వికెట్లు పడగొట్టారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావాలి



## వికలాంగుడైన రాయప్ప 3 వీలర్‌లో 3700km ప్రయాణం

**హైదరాబాద్, మే 24:**


కాగిత రాయప్ప, రాష్ట్ర జాయింట్ మాజీ సెక్రటరీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ఆంధ్రప్రదేశ్, శారీరక వికలాంగుడు సీనియర్ కాంగ్రెస్ వాలంటీర్... కె. డేవిడ్ రాజు (అతనికి సహాయకుడు) ఇద్దరూ హైదరాబాద్ (తెలంగాణ) నుండి 3 వీలర్‌పై ప్రయాణించారు. రాష్ట్రం నుండి వాయనాడు (కేరళ) నియోజకవర్గం 16042024 నుండి 22042024 వరకు 2024లో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం.. సార్వత్రిక ఎన్నికలకు. ఆయన చిరకాల స్వప్నం రాహుల్ గాంధీ ప్రధాని కావడమే..

వివరాలలోకి వెళితే కాగిత రాయప్ప, S/o వెంకట రెడ్డి కాంగ్రెస్ పార్టీ సిన్సియర్ వాలంటీర్. అతను 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్నాడు, కాంగ్రెస్ పార్టీకి అతనొక్కడే అంకితం చేయడమే కాకుండా కుటుంబ సభ్యులు కూడా ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నారు, ఇప్పుడు అతను తెలంగాణా రాష్ట్రంలోని కాజీపేట (సోదరి ఇల్లు)లో నివసిస్తున్నాడు. గతంలో 1996 నుండి 2000 వరకు విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా, 20002009లో కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకుడిగా, తూర్పుగోదావరి జిల్లా, 20092014లో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా, వికలాంగుల సెల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేశారు. 2012 నుండి 2014 వరకు తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీకి చెందిన ఆయన కాంగ్రెస్ పార్టీకి కొత్త సభ్యుల చేరిక కోసం కాంగ్రెస్ పార్టీ తరపున అనేక శిబిరాలు నిర్వహించారు.

అందుకే ఆయన సేవలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తించి బొత్స సత్యనారాయణ , ప్రెసిడెంట్ (PCC), 2014 సంవత్సరంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసే అవకాశం ఇచ్చారు.ఇంతలో, అతను 2019 సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలలో ప్రచారం చేసిన కారణంగా 2019 సంవత్సరంలో విజయవాడ నుండి న్యూఢిల్లీ నుండి న్యూఢిల్లీ 3 వీలర్‌లో 2500 కి.మీ.ల దూరం 5 రాష్ట్రాలను, అంటే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ & న్యూఢిల్లీలను కవర్ చేశాడు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాయప్పా.

అదేవిధంగా, ప్రస్తుతం కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో హైదరాబాద్ నుండి వయనాథ్ కేరళ రాష్ట్రం (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక & కేరళ మరియు 1200 కి.మీ.లు) ప్రయాణించారు, వారీ ప్రియతమ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీజీ భారతదేశానికి ప్రధానమంత్రి కావాలనీ అతని ప్రయాణానికి సంబంధించినది ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2021 అద్భుతంగా గుర్తించబడింది.

ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 2022, అతని పేరు అక్కడ బాగా నమోదు చేయబడింది, అదనంగా, అతను డా. B.R. అంబేద్కర్ జాతీయ అవార్డు (సామాజిక సేవ) న్యూఢిల్లీ 2023, కర్ణాటక బుక్ ఆఫ్ రికార్డ్స్ 2024కావున, ఆయన సేవలను దయతో గుర్తించి, దివ్యాంగుల సెల్ ఆధ్వర్యంలోని అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ఛైర్మన్‌గా ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ పార్టీని అభ్యర్థించారు. హైకమాండ్ తన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు, పార్టీ ఉన్నతాధికారులను ప్రార్థించారు, వారి గుర్తింపు తనకు గొప్ప భాగ్యం అని పేర్కొన్నారు.



# థైరాయిడ్ సమస్యను సహజంగానే ఇలా దూరం

## సమతుల్య ఆహారం తీసుకోవడం నుండి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వరకు సహజంగానే థైరాయిడ్ సమస్యను తగ్గించేందుకు కొన్ని చిట్కాలు ఉన్నాయి.

మెడ దిగువన ఉన్న చిన్న గ్రంథి థైరాయిడ్. ఇది ముఖ్యమైన రెండు హార్మోన్ల స్రావానికి కారణమవుతుంది. అవి థైరాక్సిన్ (టి 4), ట్రైయోడోథైరోనిన్ (టి 3). అవి రెండూ కలిసి థైరాయిడ్ హార్మోన్ ను ఏర్పరుస్తాయి. థైరాయిడ్ హార్మోన్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి, థైరాయిడ్ గ్రంథికి వచ్చే వ్యాధులకు కారణమయ్యే పరిస్థితుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏటా ప్రపంచ థైరాయిడ్ దినోత్సవాన్ని మే 25న నిర్వహించుకుంటారు. థైరాయిడ్ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా ఎంతో మందిని ఇబ్బంది పెడుతోంది. ఆహార, జీవనశైలి పద్ధతులను మార్చుకోవడం ద్వారా థైరాయిడ్ వ్యాధులను దూరం చేసుకోవచ్చు.


సమతుల్య ఆహారం తీసుకోండి: ఆరోగ్యకరమైన వివిధ రకాల ఆహారాన్ని తింటూ ఉండాలి. వాటిలో శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు ఉండాలి. ఇందు కోసం పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలను పుష్కలంగా ఉండాలి. చేపలు, చికెన్, కోడి గుడ్లు, చిక్కుళ్ళు వంటి లీన్ ప్రోటీన్ ఉన్న ఆహారాలను తినడం వల్ల హార్మోన్ల ఉత్పత్తి సవ్యంగా జరుగుతుంది. సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపలను తినడం వల్ల ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు శరీరానికి అందుతాయి. ఇది శరీరంలో ఇన్ ఫ్లమ్మేషన్‌ను తగ్గిస్తాయి. థైరాయిడ్ పనితీరుకు మద్దతు ఇస్తాయి.

**సెలీనియం:** థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తికి సెలీనియం కీలకమైన ఖనిజం. బ్రెజిల్ నట్స్, పొద్దుతిరుగుడు విత్తనాలు, సీఫుడ్, గుడ్లు, తృణధాన్యాలలో సెలీనియం నిండుగా ఉంటుంది. వీటిని ప్రతిరోజూ తినడం ద్వారా సెలీనియం పొందవచ్చు.

**వ్యాయామం:** మొత్తం ఆరోగ్యానికి వ్యాయామం ఒక శక్తివంతమైన సాధనం. థైరాయిడ్ పనితీరు దీనికి మినహాయింపు కాదు. చురుకైన నడక, స్విమ్మింగ్, సైక్లింగ్, నృత్యం వంటివి ప్రతిరోజూ ఒక అరగంట పాటూ చేయడం చాలా అవసరం. వ్యాయామం జీవక్రియను నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది హైపర్ థైరాయిడిజం, హైపోథైరాయిడిజం... రెండింటినీ అదుపులో ఉంచుతుంది.

**ఒత్తిడి:** దీర్ఘకాలిక ఒత్తిడి థైరాయిడ్ పనితీరుతో సహా మీ హార్మోన్లను దెబ్బతీస్తుంది. యోగా, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు వంటివి ఒత్తిడిని తగ్గించేందుకు సహకరిస్తాయి. కాబట్టి ప్రతి రోజూ అరగంట పాటూ వీటికి సమయాన్ని కేటాయించండి.

**నాణ్యమైన నిద్ర:** థైరాయిడ్ హార్మోన్ల నియంత్రణకు నాణ్యమైన నిద్ర చాలా అవసరం. ఈ హార్మోన్లు జీవక్రియ, పెరుగుదల, అభివృద్ధితో సహా వివిధ శారీరక విధులలో కీలక పాత్ర పోషిస్తాయి. సరైన థైరాయిడ్ పనితీరును నిర్వహించడానికి, ప్రతి రాత్రి మీకు 68 గంటల నిద్ర అవసరం.






# యక్షిణి శాప విముక్తి కోసం

వేదిక, మంచు లక్ష్మీ, రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్‌సిరీస్ 'యక్షిణి'. తేజ మార్ని దర్శకుడు. జూన్ 14 నుంచి తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో డిస్నీ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'సోషియో ఫాంటసీ కథాంశమిది. అలకాపురి అనే లోకం నుంచి ఒక శాపం వల్ల భూమ్మీదకు వచ్చిన యక్షిణి వంద మందిని చంపితేగానీ శాపవిముక్తురాలు కాదు. యక్షిణి వంద మందిని ఎలా చంపింది? వందో వ్యక్తి ఎవరన్నదే కథలో ఆసక్తికరంగా ఉంటుంది. హారర్‌తో పాటు థ్రిల్‌ను పంచుతుంది' అన్నారు. తన పాత్ర భావోద్వేగభరితంగా భిన్న కోణాల్లో సాగుతుందని కథానాయిక వేదిక చెప్పింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు. ఆర్కా మీడియా వర్క్స్ పతాకంపై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని ఈ సిరీస్‌ను నిర్మిస్తున్నారు.



# మెగా అవకాశం

'అమిగోస్' 'నా సామిరంగ' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది కన్నడ భామ ఆషికా రంగనాథ్. తాజాగా ఈ అమ్మడు బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. చిరంజీవి కథానాయకుడిగా వశిష్ట దర్శకత్వంలో రూపొందిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో ఆషికా రంగనాథ్ కీలక పాత్రలో నటించనుంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మూడో సినిమాలోనే మెగాస్టార్‌తో కలిసి తెరను పంచుకోవడం అదృష్టమని ఆమె అభిమానులు భావిస్తున్నారు. 'విశ్వంభర' చిత్రంలో చిరంజీవి సరసన త్రిష కథానాయికగా నటిస్తున్నది. ఈ సినిమాలో ఐదుగురు నాయికలకు చోటుందని వార్తలు వినిపిస్తున్నాయి. చిరంజీవి కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పంచభూతాల నేపథ్యంలో ఆధ్యాత్మిక, ఫాంటసీ అంశాల కలబోతగా విజువల్ ఫీస్ట్‌లా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి కెమెరా: చోటా కె నాయుడు, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాణ సంస్థ: యు.వి.క్రియేషన్స్, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, రచనదర్శకత్వం: వశిష్ట.





# కార్తీ, అరవింద స్వామి మల్టీస్టారర్..

కోలీవుడ్ స్టార్ నటులు కార్తీ, అరవింద స్వామి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మేయలగన్. (తెలుగులో నిజం + అందమైన అని అర్థం). ఈ సినిమాకు '96' వంటి బ్లాక్ బస్టర్ సినిమాను అందించిన ప్రేమ్ కుమార్.సీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్‌లో అరవింద స్వామి సైకిల్ నడుపుతుండగా.. కార్తీ సంతోషంతో మునిగి తెలుతున్నట్లు ఉన్నాడు. ఇక ఈ పోస్టర్ గమనిస్తే.. ఫ్రెండ్‌షిప్ నేపథ్యంలో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్య జ్యోతిక నిర్మిస్తుండగా.. రాజ్ కిరణ్, శ్రీదేవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 96 సినిమా సంగీత దర్శకుడు గోవింద్ వసంత ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.



# 27 ఏళ్ల తర్వాత..

ప్రభుదేవా, కాజోల్ కాంబినేషన్ అనగానే 'మెరుపు కలలు' (1997) చిత్రంలోని 'వెన్నెలవే వెన్నెలవే' అనే పాట గుర్తుకొస్తుంది. ఆ రోజుల్లో యువతరాన్ని ఆమితంగా ఆకట్టుకుంది ఆ పాట. 'మెరుపు కలలు' సినిమా తర్వాత ప్రభుదేవా, కాజోల్ కలిసి నటించలేదు. దాదాపు 27 ఏళ్ల తర్వాత ఈ అగ్ర తారలిద్దరూ ఓ సినిమాలో నటిస్తుండటం విశేషం. వివరాల్లోకి వెళితే... తెలుగు యువకుడు చరణ్‌తేజ్ ఉప్పలపాటి దర్శకత్వంలో కాజోల్, ప్రభుదేవా ప్రధాన పాత్రల్లో ఓ బాలీవుడ్ చిత్రం తెరకెక్కుతున్నది. యాక్షన్ థ్రిల్లర్‌గా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో నసీరుద్దీన్‌షా, జిషుసేన్ గుప్తా, సంయుక్త మీనన్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఫస్ట్ షెడ్యూల్ పూర్తయింది. త్వరలో టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ప్రభుదేవాకాజోల్ జోడీ వెండితెరపై సందడి చేయబోతుండటం విశేషంగా చెప్పుకుంటున్నారు. కాజోల్ ప్రస్తుతం హిందీలో 'మా' అనే చిత్రంలో నటిస్తున్నది.



# ఫిదా కాంబినేషన్ రిపీట్

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వరుణ్‌తేజ్, సాయిపల్లవి జంటగా నటించిన 'ఫిదా' చిత్రం చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా మెప్పించింది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో నేటివిటీకి పట్టం కడుతూ అందరిని ఆకట్టుకుంది. వరుణ్‌తేజ్ కెరీర్‌లోనే ఉత్తమ చిత్రంగా నిలిచిపోయింది. తాజాగా ఈ కాంబినేషన్ మరోమారు రిపీట్ కానుందని సమాచారం. ప్రస్తుతం శేఖర్ కమ్ముల 'కుబేర', వరుణ్‌తేజ్ 'మట్కా' చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఈ రెండు ప్రాజెక్ట్‌లు పూర్తయిన వెంటనే వీరి కాంబినేషన్‌లో సినిమా పట్టాలెక్కనుందని తెలుస్తున్నది. వరుణ్‌తేజ్‌ను దృష్టిలో పెట్టుకొని శేఖర్ కమ్ముల 'ఫిదా' తరహాలోనే క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కథను సిద్ధం చేశారని, కథ బాగా నచ్చడంతో వరుణ్‌తేజ్ ఈ ప్రాజెక్ట్‌కు వెంటనే ఓకే చెప్పారని అంటున్నారు. ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుందని సమాచారం.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com